18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 8 నవంబర్ 2024 | పేజీలు 9

## టీటీడీ చైర్మన్‌కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** మొట్టమొదటిసారిగా టీటీడీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం తిరుపతి రఘునాథ రిసార్ట్స్ లోని ఎమ్మెల్యే పులివర్తి నాని నివాసానికి విచ్చేసిన టీవీ5 అధినేత, టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు



కి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు గురువారం ఘన స్వాగతం పలికారు. టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుకు పుష్ప గుచ్చం ఇచ్చి శాలువతో సత్కరించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న అనంతరం పలు విషయాలపై ఇరువురు మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమం లో తిరుపతి రూరల్ మండలం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా

## 50వేల మంది వినియోగదారులకు ప్రయోజనం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

గృహ, యాత్రికుల, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారుల నుండి నానాటికీ పెరుగుతున్న డిమాండ్ మేరకు మెరుగైన నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయుట కొరకు నేడుప్రభుత్వం ట్రాన్స్‌కోకు సంబంధించిన పలు సబ్‌స్టేషన్లు ప్రారంభించుకోవడం, శంఖుస్థాపన శిలా ఫలక ఆవిష్కరణలు వర్చువల్ విధానంలో చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అదేబాటలో గురువారం ఉదయం పలు జిల్లాలకు సంబంధించిన కొత్త సబ్‌స్టేషన్లకు శంఖు స్థాపన, ప్రాంభోత్సవాలు వర్చువల్‌విధానంలో నిర్వహించగా తిరుపతి జిల్లా నుండి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సిఎండి ఏపీఎస్పీడిసీఎల్ తిరుపతి సంతోష్ రావు, ట్రాన్స్‌కో ఎస్ఈ కరుణాకర్ ఎస్ఈ ఏపీఎస్పీడిసీఎల్ సురేంద్ర నాయుడు తదితర అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. తిరుపతి జిల్లాలో తూకివాకం 132/33కేవీ సబ్‌స్టేషన్‌కు చెందిన రూ. 76.89 కోట్ల నిర్మాణ పనులకు చెందిన శంఖుస్థాపన శిలా ఫలక ఆవిష్కరణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో చేయగా జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి శంఖుస్థాపన శిలా ఫలకం ఆవిష్కరణలో పాల్గొన్నారు. సిఎం మాట్లాడుతూ ట్రాన్స్‌కోకు చెందిన పలు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలను గుంటూరు జిల్లా తాళ్లయ్యపాలెం సిఆర్డిఏ పరిధిలో 400/220 సబ్‌స్టేషన్‌ను ప్రారంభించుకుని నేడు వర్చువల్ విధానంలో చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సదరు శంఖు స్థాపన చేసిన సబ్ స్టేషన్‌ల నిర్మాణం ఒక సంవత్సరం నాటికి పూర్తిచేయాలన్నారు. గృహ, యాత్రికుల, వ్యవసాయ రంగ,

మిగతా 2లో

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శాసిస్తున్న

# ఆ ఐదుగురు




**ఏ పని జరగాలన్న చెయ్యి తడపాల్సిందే..**
**ఇవ్వని వారి దస్త్రంపై కానరాని పచ్చని సిరా..**
**అక్రమాల పుట్టగా మారిన సబ్ రిజిస్టర్ కార్యాలయ వ్యవహారాలపై మేజర్‌న్యూస్ నిశిత పరిశీలన**
**వాల్యుయేషన్‌లో ఒక్క శాతం వాటా**
**ఆ పెద్దాధికారికే.. మరో కథనంలో..**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:**

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తికి కూతవేటు దూరంలో ఉన్న తొట్టంబేడు పరిసరప్రాంతాలు దినదిన అభివృద్ధి చెందుతున్నాయి. జాతీయ రహదారికి సమీపాన ఉండడంతో భూధరలకు రెక్కలొచ్చాయి. ఫలితంగా రియల్ దందా పరుగులు పెడుతోంది. దీన్నే ఆదాయ వనరుగా మార్చుకున్న తొట్టంబేడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికార సిబ్బంది అవినీతి పర్వానికి తెర లేపారు. కార్యాలయంలోని ఆ ఐదుగురుకి ఏ పని చేయాలన్న చెయ్యి తడపాల్సిందే. ఈ కార్యాలయంలో ఏ పని జరగాలన్న అనధికారికంగా ఓ ధరల పట్టికను సిద్ధం చేశారు. ఈసీ మొదలు, మార్ట్‌గేజ్, మార్కెట్ వాల్యుయేషన్, రిజిస్ట్రేషన్‌ల వరకు ఒక్కోరేట్ ఫిక్స్ చేసి హక్కుదారుల నుండి ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారు. తొట్టంబేడు సబ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో బయట ఉండే డాక్యుమెంట్ రైటర్ల నుండి కార్యాలయంలోని అటెండర్లు, జూనియర్

మిగతా 2లో

## కాలిబాటలపై పుట్ట గొడుగుల్లా దుకాణాలు

**ట్రాఫిక్ చిక్కుల్లో నగరవాసులు, శ్రీవారి భక్తులు**
**చోద్యం చూస్తున్న అధికార గణం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

తిరుచానూరు మార్గంలో ఎక్కడ చూసినా రోడ్లకి ఇరువైపులా ఫుట్ పాతులను ఆక్రమించుకుని పుట్టగొడుగుల్లా విచ్చలవిడిగా దుకాణాలను ఏర్పాటు చేసి అనధికారకంగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీంతో నగరవాసులు, శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులు ట్రాఫిక్ చిక్కుల్లో ఇరుక్కుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గన జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, తిరుపతి రూరల్ ప్రాంతం నుంచి నగరానికి విచ్చేసే ప్రజలతో పాటు అనేకమంది రాకపోకలు సాగిస్తున్నారు. ఈ మార్గంలో ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల కొంత దూరం రోడ్డు ఇరుకుగా ఉంది. దీనివల్ల రోడ్లపై అడ్డదిడ్డంగా తోపుడు బండ్లు, కొనుగోలుదారులు వాహనాలు రోడ్లకు అడ్డంగా పార్కు చేయడం వల్ల నిత్యం ట్రాఫిక్ కష్టాలను ఎదుర్కొంటున్నారు. దీనివల్ల వాహనదారులు ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో ఆందోళన చెందుతున్నారు. అలాగే మహిళ ప్రాంగణం పక్కన ఫుట్‌పాత్‌ను ఆక్రమించి దర్జాగా టిఫిన్ సెంటర్లో పెట్టి వ్యాపారం చేసుకోవడంతో వాహనదారులు




ఇక్కట్లు పడుతున్నారు. ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన టిఫిన్ సెంటర్లో దుకాణాలవద్ద వాహనదారులు అడ్డడ్డంగా పార్కు చేయడంతో నగరవాసులు వాహనదారులకు అంతరాయం కలుగుతుంది. చాలామంది వాహనదారులు ఇబ్బందులు పడుతున్న పోలీసు మున్సిపల్ పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీన్ని గమనించిన కొందరు 112కు కాల్ చేసి చెప్పడంతో తిరుచానూరు పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్కు అంతరాయం కలిగించే వాహనాలను తొలగించారు. ప్రతిరోజు ఇదే సమస్య ఎదురవటంతో అధికారులు పట్టించుకోవాలని వాహనదారులు వాపోతున్నారు. దుకాణదారులకు మహిళా ప్రాంగణం వారు నిబంధనలకు విరుద్ధంగా సహకరిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్న దుకాణదారులకు పలుమార్లు పోలీసులు హెచ్చరించిన వారు చెప్పిన సమయంలో తొలగించి మరల అదే విధంగా వ్యవహరిస్తున్నారు. దీనితోపాటు చిరు వ్యాపారుల సైతం వీరి వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ మార్గంలో తిరుమలకు వెళ్ళేందుకు వీవీఐపీలు కూడా ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు, పోలీసులు చొరవ తీసుకొని ఫుట్ పాతులపై ఆక్రమించుకుని ఏర్పాటుచేసిన దుకాణదారులపై చర్యలు తీసుకుని వారిని అక్కడ నుంచి తొలగించేందుకు కృషి చేయాలని నగరవాసులు వాహనదారులు అధికారులను వేడుకుంటున్నారు.

### నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు లోబడి

## అవిలాల చెరువు అభివృద్ధికి అధ్యయన కమిటీ

**కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు లోబడి అవిలాల చెరువు అభివృద్ధి కొరకు అధ్యయన కమిటీని ఏర్పాటు చేసి వారు రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, జెసి శుభం బన్సల్, టీటీడీ సిఈ సత్యనారాయణ తదితర అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించి సమీక్షిస్తూ అవిలాల చెరువును ఎన్జిటి నిబంధనలకు లోబడి అభివృద్ధి చేయుట కొరకు ఒక కమిటీని టీటీడీ సిఈ, ఇరిగేషన్ ఈఈ, పిడి ఎన్హెచ్, ఆర్డీఓ తిరుపతి, తుడా సెక్రెటరీలతో ఏర్పాటు చేసి రెండు వారాల్లో నివేదికను సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో తుడా సెక్రెటరీ డా. వెంకటనారాయణ, టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్ గుణభూషణ్ రెడ్డి, ఆర్డీఓ తిరుపతి రామ్మోహన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథరామి రెడ్డి పాల్గొన్నారు.



## ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన నారా బ్రాహ్మణి

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలం శివపురం సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి గురువారం పరిశీలించారు. ఇంటి నిర్మాణాన్ని పరిశీలించేందుకు వచ్చిన నారా బ్రాహ్మణిని కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, సీఎం వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ తెలుగుదేశం పార్టీ సలహాదారులు నరేష్ ఆచారి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్‌బాబు ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంటి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని నిర్మాణం చేపడుతున్న ఎల్.ఎన్.టి ప్రతినిధులను ఆమె కోరారు.



## జయచంద్ర నాయుడుకి మాతృవియోగం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్.పురం మండలానికి చెందిన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి జయ చంద్ర నాయుడు తల్లి మునెమ్మ మరణించడం జరిగింది. ఇందులో భాగంగా ఎస్ఆర్.పురం మండలంలోని జయచంద్రనాయుడు వారి స్వగ్రామమైన ఆరి మాకుల పల్లె గ్రామంలో మునెమ్మ పార్థివదేహానికి చిత్తూరు జిల్లా టీడీపి అధ్యక్షులు సిఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టీడీపి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా పార్లమెంట్ యాదవ సాధికార కమిటీ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, జిల్లా పార్టీ కార్యదర్శి బాబు నాయుడు, పార్లమెంట్ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సునీల్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ రాజశేఖర్, సుధాకర్ నాయుడు, ప్రముఖ న్యాయవాది త్రిమూర్తి,విజయ్ కుమార్, టీడీపి కార్యాలయం మేనేజర్ యుగంధర్, అశోక్ నాయుడు, వెంకటేష్ నాయుడు, రవి పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు: ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీలో 77కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ కరెంట్ కష్టాలు తీర్చడంలో ముందడుగు వేశారు. రాజధాని అమరావతికి నిరంతరం కరెంటు సప్లై చేసే విధంగా సబ్‌స్టేషన్‌కు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా రేణిగుంట మండలం తూకివాకం గ్రామంలో 77కోట్లతో సబ్ స్టేషన్ శంకుస్థాపన చేశారు. వర్చువల్‌గా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొని శ్రీకాళహస్తి ప్రజలు తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## తెలుగు సాహిత్యంపై జాతీయ సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భావనప్రియ సాహితీ వేదిక ద్వారా తెలుగు సాహిత్యం, రచనలు, ఆవిష్కరణలు, అష్టావధానం విషయాలపై చెలికాని అన్నారావు సభాభవనంలో 8, 9, 10 మూడు రోజులపాటు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు తెలుగు సాహిత్యం ప్రియులు తెలుగు భాషా అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా ఆచార్య ఎన్జీరంగా జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వ్యవసాయ పరిశోధన కళాశాలలో ఆచార్య ఎన్జీరంగా 124వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏడిఆర్, ఆర్ఏఆర్ఎస్ డాక్టర్ వి.సుమతి పాల్గొని ఆచార్య ఎన్జీరంగా చిత్రపటానికి అధికారులతో కలిసి నివాళులర్పించారు. ఆచార్య ఎన్జీరంగా ఎక్కువ సమయం పార్లమెంటులో పనిచేశారని, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగాఎంతో తెగింపుతో పోరాడారని తెలిపారు. రైతు కూలి సంఘాలను ప్రోత్సహించి, భావి తరాలకు ఆయన ఒక ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఆర్ఎస్‌లోని శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవస్థానంలో పూర్ణాహుతి విశేష పూజలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఉన్న అధికారానంది బాలాలయం సందర్భంగా 16 కాళ్ళ మండపంలో ఏర్పాటు చేసిన కలిస ప్రతిష్ట చేసి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని దేవస్థానం వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ మురళీధర్‌రెడ్డి, సూపరింటెండెంట్‌అండ్‌సిఎస్ఓ నాగభూషణం యాదవ్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శాసిస్తున్న ఆ ఐదుగురు

(మొదటిపేజీ తరువాయి)

అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్‌లు ఆ పెద్ద అధికారి కనుసన్నల్లో అక్రమ వసూళ్ల మత్తులో జోగుతున్నారు. కోడ్ లాంగ్వేజ్ లో ఆ పెద్ద అధికారి అడిగిన మొత్తం ఇవ్వకపోతే తొట్టంబేడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దస్త్రంపై పచ్చని ( సంతకం) సిర కనిపించే ప్రసక్తే లేదని.. మధ్యవర్తుల ద్వారా ఫలానా మొత్తం ఇవ్వాల్సిందే అంటూ ఒత్తిడి చేయడం పట్ల హక్కుదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఎన్నో అవినీతి అక్రమాలు ఈ కార్యాలయంలో రాజ్యమేలుతున్నాయి. నిజమైన హక్కుదారులను వేధింపులకు గురి చేస్తున్న ఆ ఐదుగురి బాగోతాలను మేజర్ న్యూస్ బట్టబయలు చేస్తుంది. తొట్టంబేడు సబ్ రిజిస్టర్ కార్యాలయంపై నేటి దినపత్రిక సూర్య నిశిత పరిశీలనలో వెలుగు చూసిన అనేక అంశాలలో వాల్యుయేషన్‌లో ఒక్క శాతం వాటా ఆ పెద్ద అధికారికే శీర్షికన ఆధారాలతో మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.




## నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా 50వేల మంది వినియోగదారులకు ప్రయోజనం

(మొదటిపేజీ తరువాయి)

వాణిజ్య, పరిశ్రమల తదితర వినియోగదారుల నుండి నానాటికీ పెరుగుతున్న డిమాండ్ మేరకు మెరుగైన, నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని, ఆ దిశలో బుధవారం ఈ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. గతంలో 2004 లో మిగులు కరెంట్ ఉండేలా ప్రభుత్వ పనితీరు ఉందన్నారు. దేవుడు ఇచ్చిన వరం ఎండ ద్వారా సోలార్ పవర్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, విండ్ పవర్ ద్వారా పవన విద్యుత్ ఉత్పాదనకు చర్యలు చేపట్టి విద్యుత్ ఉత్పాదన లో వినూత్న మార్పులు తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందనీ, కోట్ల రూపాయల బకాయిలు పెట్టారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సమ పాళ్లలో అమలు చేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 132 కెవి రేణిగుంట సబ్‌స్టేషన్ నుండి చంద్రగిరి డిసిలైన్ సామర్థ్యం పెంపుదల, ప్రస్తుతం ఉన్న 132 కెవి రాచగన్నేరి నుండి చంద్రగిరి ఎస్.సి లైన్ వరకు ఉన్న కేబుల్ లైనింగ్ సాంకేతిక పనులు చేపట్టడం జరుగుతున్నదన్నారు. ఈ ప్రాజెక్టు అమలు ద్వారా తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్ మరియు రేణిగుంట మండలాలు, సుమారుగా 50వేల మంది వినియోగదారులు లబ్ధి పొందనున్నారన్నారు. తద్వారా ప్రధానంగా తిరుపతి ప్రాంతంలో వేగంగా విస్తరిస్తున్న గృహ, వ్యవసాయ, తీర్థ యాత్ర, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు నాణ్యమైన విశ్వసనీయమైన అంతరాయం లేని విద్యుత్‌సరఫరా అందుతుందని, వోల్టేజ్ హెచ్చు తగ్గుల సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. అంతే కాకుండా విద్యుత్ ప్రసార నష్టములు, అంతరాయాలు తగ్గుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తూకివాకం జడ్పిటిసి సుబ్రహ్మణ్యం రెడ్డి, సర్పంచ్ శివ, ట్రాన్స్కో ఈఈలు శ్రీనివాస్, సురేంద్ర నాయుడు, డీఈ లు, ఎడిఈ లు తదితర ఏపీ ట్రాన్స్ కో, ఏపీ ఎస్పీడిసిఎల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల జిల్లా ఉపాధ్యక్షురాలుగా విజయలక్ష్మి ఎన్నిక

**పలమనేరు, మేజర్‌న్యూస్:** జాతీయ మానవ హక్కులు,అవినీతి నిర్మూలన సంస్థ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షురాలుగా విజయలక్ష్మిని ఎన్నిక చేసినట్లు జిల్లా అధ్యక్ష,కార్యదర్శి, డి.వి.మునిరత్నం, శ్రీనివాసులు తెలిపారు. అందులో భాగంగా గురువారం పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు భూదేవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అందరు సమక్షంలో ఎన్నిక చేయడం ఎన్నికచేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ నాయకులు మణి, పార్థసారథి, గుర్రం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మానవ హక్కుల సంస్థ నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్నందువలన కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన విజయలక్ష్మి ఆకర్షితురాలై తమతో కలిసి పనిచేయడానికి సంసిద్ధమైందని పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన విజయలక్ష్మికి వ్యక్తిగత గుర్తింపు కార్డును నాయకులు చేతుల మీదుగా అందచేశారు. జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ తన మీద నమ్మకముతో మానవహక్కుల సంస్థ జిల్లా ఉపాధ్యక్షురాలుగా బాధ్యతను ఇచ్చారని ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నిస్వార్థముతో పారదర్శకంగా బంధు ప్రీతి లేకుండా మానవ హక్కుల నాయకులతో కలిసి ప్రజల కోసం పోరాడతానని తెలిపారు. తనకు 30 సంవత్సరాలు ప్రజాసేవలో అనుభవం ఉందని అదే తరహాలో మానవ హక్కుల సంస్థ నిబంధనల మేరకు జిల్లా ప్రజలకు మరికొన్ని సేవలు అందిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన జిల్లా నియోజకవర్గ మండలాల మానవ హక్కుల నాయకులకు ఆమె ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, ధనమ్మ, నాగార్జున, సాంబశివ, ఆనంద, గంగన్న, గోపాల్ గౌడ్ సుబ్రహ్మణ్యం, గురురాజా, ఓబుల్ రెడ్డి, దాము, నాగరాజు పాల్గొన్నారు.




## ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

### డీఎస్పీ చెంచు బాబు

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు అన్నారు. ప్రధాన రహదారులపై ఆటోలను నిర్లక్ష్యంగా నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. గురువారం నాయుడుపేట డిఎస్పీ కార్యాలయంలో స్థానిక ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డీఎస్పీ చెంచుబాబు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఆటోలలో పరిధికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని డ్రైవర్లకు సూచించారు. ప్రతి డ్రైవర్ తమ ఆటోపై సీరియల్ నెంబర్, ఫోన్‌నెంబర్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆటో ఎక్కే మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు. మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హైవేల పట్ల ప్రభుత్వ నిబంధనలు పాటించాలని గుర్తు చేశారు. ఆటో డ్రైవ్ చేసేటప్పుడు డ్రైవర్ తమ కుటుంబాన్ని ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. మైనర్ పిల్లలను ఆటోలలో ఎక్కించుకుని పనికి తీసుకువెళితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆటోలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తమ పనులు చేసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. తమ వెనుక కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని గుర్తుపెట్టుకుని ఆటోలు సురక్షితంగా నడుపుకోవాలన్నారు. లైసెన్స్‌లు తప్పకుండా తీసుకోవాలన్నారు. తాగి వాహనాలు నడపవద్దని,. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ఆటోలను నడపాలని, ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబడేలా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డీఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు బాబి, సంగమేశ్వర రావు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## ఘనంగా 75వ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అవతరణ దినోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 75వ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అధికారులు కలసి స్టికర్, మెమెంటోను అందజేసి, శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం స్కౌట్స్ అవతరణ దినోత్సవ చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమీషనర్లు ఎం.ఎం.రెడ్డి, టి.రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి ఎం. జయరాం, రాష్ట్ర సహాయ కార్య నిర్వాహక కమీషనర్ కోటేశ్వరరావు, జిల్లా ట్రైనింగ్ కమీషనర్ జి. వెంకటేశ్వర్లు, బాలిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ అవగాహన దినోత్సవం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్‌రిబ్బన్ క్లబ్, జువాలజీ డిపార్ట్మెంట్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తించడం నివారణలో కీలక పాత్ర వహిస్తుందన్నారు. డా.ఎం.భాస్కరరాజు, వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు క్యాన్సర్, దాని ప్రమాద కారకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, లక్షణాలను గుర్తించడంలో వారికి సహాయపడుతుందని తెలియజేసారు. అకడమిక్ కోఆర్డినేటర్, డా.పి. మహేశ్వరి మాట్లాడుతూ ముందస్తుగా చికిత్స పొందేలా ప్రజలను ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎంపిక చేసుకోవడం దీని లక్ష్యం అని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డాక్టర్ జి.స్వాతి జువాలజీ అధ్యాపకురాలు వ్యవహరించారు. మూడవ సంవత్సరం బిజెడ్పి విద్యార్థి హేమావతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్యాన్సర్ అవగాహన, దాని కారణాలు, జీవనశైలిపై ప్రసంగించారు. తరువాత క్యాన్సర్ అవగాహనపై విద్యార్థులు పోస్టర్ ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల విద్యార్థులు తమిళ్ సెల్వం, హరి ప్రియ, మోహన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. తిరుమల వాసుదేవరావు, డా.వరలక్ష్మి, డా.శ్రీలక్ష్మి, డా.గోపి, కిరణ్, లాల్ భాష, ఇతర కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉల్లాస్ - అక్షరాస్యత వైపు అడుగులు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉల్లాస్ నవ భారత్ సాక్షరత కార్యక్రమం ఇది న్యూఇండియా లిటరసి పోగ్రాం 18 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దలకు సాధికారిత కల్పించడం దీని పూర్తి లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని గురువారం స్థానిక వెలుగు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ టీచర్లకు ఒక్కరోజు శిక్షణాతరగతులు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లీలామాధవి ఆధ్వర్యంలో వెలుగు ఏ.పి.యం. సుబ్రమణ్యం సమక్షంలో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండలంలో 32గ్రామ సమాఖ్యాల పరిధిలో 33మంది వాలంటీర్ టీచర్లను ఎన్నుకోవడం జరిగిందని, వీరికి ఎటువంటి పారితోషకం ఉండదని, స్వచ్ఛందంగా సేవ చేయాలని 32 గ్రామ సమాఖ్యాల ద్వారా 385మంది నిరక్షరాస్యులను గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు, సంఘ మిత్రలు, వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు.




## వసతి గృహాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశిరాల గొల్లపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భోజన వసతి గృహాన్ని నిర్మించారు. ఇందులో భాగంగా గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. డివైఈఓ చంద్రశేఖర్, మండలవిద్యాధికారి రుక్మిణి పాల్గొని వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి విద్యార్థులకు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు శ్రీకరం చుట్టిన వారికి జిల్లా కలెక్టర్ ఐఓసీఎల్ ఉన్నతాధికారులు కైలాష్ పార్టీ నాయక్, అమిత్ సర్దార్‌కు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లలిత. ఉపాధ్యాయులు విద్యార్థులు పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వైకాపా అక్రమ భూ సర్వేపై ప్రభుత్వం విచారణ చేపడుతోంది

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** గత వైకాపా ప్రభుత్వ పాలనలో రీ సర్వే పేరుతో చేసిన భూ అక్రమాలపై టీడీపి కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రెవిన్యూ గ్రామసభలు నిర్వ హించి సమగ్ర విచారణ చేపట్టి భూ బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ తెలిపారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైకాపా పరిపాలనలో అప్పటి ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి జగనన్న భూరక్ష భూముల రీసర్వే పేరుతో తరతరాలుగా వారసత్వ హక్కుగా అనుభవిస్తున్న ఆస్తులను, భూములను రెవెన్యూ శాఖ అధికారులు, సర్వే అధికారులు తప్పుగా ముద్రించి పంపిణీ చేశారన్నారు. రైతుల ఫోటోతో పాటు ప్రభుత్వ రాజముద్రను ముద్రించి సర్వహక్కులతో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ సమావేశంలో మోహన్ రాజ్, వెంకటేష్ యాదవ్, ధరణి ప్రకాష్, సుధాకర్ నాయుడు పాల్గొన్నారు.



## రహదారి మరమ్మత్తులో గుత్తేదారు నిర్లక్ష్యం... తీరని కష్టాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రజల రహదారి కష్టాలు తీర్చాలన్న సదుద్దేశ్యంతో తలపెట్టిన మరమ్మతుల కార్యక్రమం గుత్తేదారుల నిర్లక్ష్యంతో నత్తనడకన సాగుతుండడంతో ప్రజలు అవస్థలు వర్ణణాతీతంగానే ఉన్నాయి. గూడూరు నియోజకవర్గం పరిధిలో 5.24 కోట్ల రూపాయల వ్యయంతో గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన రహదారుల మరమ్మతులకు ఉత్తర్వులు ఇచ్చారు. అందులో భాగంగా ఇప్పటికే పనులు పొందిన గుత్తేదారులు రహదారుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నారు. అయితే చిల్లకూరు మండలంలో గత ప్రభుత్వంలో మంజూరు చేసిన రూ.74లక్షల నిధులకు అప్పట్లో గుత్తేదారులు ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో ఎంఎల్ఏ చొరవ తీసుకుని మండల ప్రధాన రహదారి పనికి శ్రీకారం చుట్టించారు. అయితే పని మొదలెట్టి నెల రోజులపైగా గడుస్తున్నా గుత్తేదారు పనులు సక్రమంగా చేయక పోవడంతో ఎక్కడ గుంతలు అక్కడేగా ఉండి పోయాయి. అసలే ఈ మార్గంలో సాగరమాల రహదారి పనులకు పెద్దసంఖ్యలో వాహనాలు తిరుగు తుండడంతో గుంతలకు తోడు దుమ్ము వాహనదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. నెల రోజులు గడుస్తున్నా కిలోమీటరు గుంతలు కూడ పూడ్చకుండా గుత్తేదారు తాత్‌సారం చేస్తున్నాఅధికారులు పట్టించు కోక పోవడంపై మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వేసిన ప్యాచ్ వర్క్ వద్దగుంటలు తిరిగి గుంటలుగా మారుతున్నాయిని పేర్కొంటు న్నారు. ఒకపక్క వర్షాలు కురుస్తున్న సమయం కావడంతో ఉన్న కొద్ది సమయంలో త్వరగా పని పూర్తి చేయాల్సిన గుత్తేదారు నత్తనడకన చేస్తున్నారు. ఇకనైనా ఆర్అండ్‌బి అధికారులు చిల్లకూరు మండల ప్రధాన రహదారి పనులను త్వరగా పూర్తి చేసేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.






## రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలి : ఎంపీడీఓ

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** 0-18 సంవత్సరాల పిల్లల ఆరోగ్య పరిరక్షణ, ప్రోత్సాహానికి రూపొందించబడిన రాష్ట్రీయ బాల ఆరోగ్య (ఆర్బిఎస్కే) కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని చిట్టమూరు ఎంపీడీవో మనోహర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక శ్రీశక్తి భవనంలో వైద్యాధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. అన్ని అంగన్వాడి పాఠశాలలు, ఒకటి నుండి 10వ తరగతి వరకు ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు బాల్యంలో వచ్చే లోపాలు, వ్యాధులు, వైకల్యాలను ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించి, గుర్తించి లోపాలు ఉన్నవారిని గుర్తించి,ప్రణాళికలు రూపొందించి, చితంగా చికిత్స, ఆపరేషన్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 14నుండి అమలు కానున్న ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారుల ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఐవి ప్రసాద్, ఎంఈఓ బివి కృష్ణయ్య, మల్లాం, చిట్టమూరు, గునపాటిపాళెటం, ఈశ్వరవాక వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్, వైద్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారు పేరు స్కౌట్స్ అండ్ గైడ్స్

**మంగళం, మేజర్‌న్యూస్:** భారత్ స్కౌట్స్ గైడ్స్, 75వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లాలో మంగళంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. జిల్లా విద్యాధికారి కేవీక్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో స్కౌట్, గైడ్‌యూనిట్స్ విధిగా ఏర్పాటుకు కృషి జరుగుతుందని 2024-25వార్షిక సంవత్సరంనకు గాను జిల్లాలో 1500 పాఠశాలల్లో స్కౌట్ శాఖలు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటున్నామని. ఇందులో ప్రధానమంత్రి శ్రీ కింద తిరుపతి జిల్లాలో 40 పాఠశాలలకు రూ.50వేల చొప్పున సమగ్ర శిక్ష ద్వారా ఇవ్వడమే కాకుండా, వారికీ ప్రత్యేక శిక్షణలు జరుగుతాయన్నారు. మన జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2023-24కు గాను 568 యూనిట్స్‌తో ప్రప్రథమ స్థానాన్ని పొందిందనీ దానిని అలాగే నిలుపు కొనుటకు కార్యర్గం కృషిచేయాలన్నారు. తిరుపతి జిల్లా ఉప విద్యాధి కారి బాలాజీ తెలియ జేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వయోజన వనరుల కమిషనర్ ఎం.ఎం.రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి జయరాం. వార్షిక నివేదిక సమర్పించి, ఫ్లాగ్ డే స్టిక్కర్స్‌ను విడుదల చేశారు. నిర్వాహక కమిషనర్ కోటేశ్వర రావు స్కార్ఫ్ అధికారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, స్కౌట్ మాస్టర్స్, మునిరత్నం, వెంకటేశు, రామకృష్ణ, వేంకటాద్రి, మురళి, హేమకుమార్, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.




## గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజక వర్గ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే శాసనసభ్యులు అమరనాథ రెడ్డి ఆశయమని మాజీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి భాను ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపంజాణి మండలం రాజు పల్లి గ్రామంలో శాసనసభ్యులు మంజూరు చేసిన 5.50 లక్షలు సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులను భాను ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రిజ్వానా, సుకుమార్ యాదవ్, వీఆర్వో కృష్ణంరాజు, ఇంజనీరింగ్ సహాయకులు శ్రీకాంత్, తెలుగు దేశం పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది నాగరేఖ పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి ఆలయ కుంభాభిషేకం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణ పరిధిలో నిర్మించిన అయ్యప్పస్వామి నూతన ఆలయం కుంభాభిషేక కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి. కుంభాబిషేకంలో భాగంగా గురువారం ఉదయం గణపతి పూజతో ప్రారంభం,ఇన కార్యక్రమాలు పంచగవ్య నవ గోపూజ, రుత్వికణం, అఖంధ దీపారాధన, అంకురార్పణ, ధ్వజ స్థంభ స్థాపన, కలశ స్థాపన, యాగశాల పూజ, అగ్ని ప్రతిష్ట గణపతి, బింబ జలాధి వాసం, యాగశాల అధిషట్ఆన దేవత హెూమం, విష్ణు రుద్ర అంబిక, అయ్యప్ప మూల మంత్ర హెూమం నిర్వహించారు. మధ్యాహ్నం వైవేద్యం, హారతి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం అయ్యప్ప స్వామి నూతన విగ్రహాలను నగరంలో ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు మాలదారణలో నగర వీధుల్లో బిక్షాటన చూస్తూ నిధులు సేకరించారు. స్వామికి పడి పూజ, పడి మెట్లు స్థాపన ఆరాధన చేశారు. ఈ సమయంలో అయ్యప్ప మాలదారులను మాత్రమే అనుమతించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో పలువురు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో అఘోరి నాగసాధు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు అఘోరిణ్ణి నాగసాధు గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మ వాళ్ళ దర్శనానికి వచ్చారు. అఘోరి బట్టలు లేకుండా రావడంతో శ్రీకాళహస్తి దేవస్థానం సిబ్బంది అడ్డు కోవడంతో మనస్థాపం చెందిన అఘోరిని అక్కడి నుంచి శ్రీకాళహస్తి దేవస్థానంలో రెండవ గోపురం వద్దకు చేరుకుని ఆమె కారులో ఉన్న పెట్రోల్ ఎత్తుకొని కారు మీద పోసి ఆమె మీద పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేస్తుండడంతో.. అక్కడే ఉన్న స్థానికులు వెంటనే అది గమనించి నీళ్లు చల్లడంతో ఆమె ప్రయత్నం విరమించుకుంది. ఇంతలో పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని అఘోరిని శాంతింప చేసి ఆమెని అక్కడి నుంచి వెళ్లిపోమని ఎంత చెప్పినా ఆమె వినకపోవడంతో వెంటనే. ఆమెని దేవస్థానం చెందిన అంబులెన్స్ ఎక్కించుకొని అక్కడి నుంచి తరలించారు. దేవస్థానం రెండవ గేటు వద్ద ఉన్న అఘోరి కారుని కూడా తీసుకెళ్లారు. సాయంత్రం 7:30 గంటలకు అఘోరి తిరిగి మళ్లీ శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దర్శనానికి వచ్చారు. పోలీసులు. ఆలయ అధికారులు సంప్రదాయ దుస్తులు ధరించడం వలన ఆమెను బందోబస్తు కల్పించి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి గోపి వారి సిబ్బంది తగిన బందోబస్తు కల్పించి దర్శనం ఏర్పాటు చేశారు.

## బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమ కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది

**- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్**
**- గుండ్ల సముద్రం గిరిజన గ్రామ ప్రజలకు ఇళ్ళ నిర్మాణానికి చర్యలు చేపడతా**
**- వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ**



**వెంకటగిరి రూరల్, మేజర్‌న్యూస్:** బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని,నేడు వెంకటగిరి నియోజకవర్గంలోని గుండ్ల సముద్రం గిరిజన గ్రామ ప్రజలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయు కార్యక్రమంలో పాల్గొనడం సంతోషదాయకమని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం వెంకటగిరిలోని గుండ్ల సముద్రం గిరిజన గ్రామ ప్రజలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, శ్రీనివాస ట్రస్ట్ సేవా సంస్థ చైర్మన్ స్వరణ్ సింగ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల ప్రజల సంక్షేమ కోసం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. గుండ్ల సముద్రంలోని 22 నిరుపేద గిరిజన గ్రామ ప్రజలకు ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ ప్రజలకు 3 సెంట్ల స్థలం కలిగిన ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని, త్వరలోనే ఇళ్ల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా రోడ్ల నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. శ్రీనివాస సేవా సంస్థ చైర్మన్ గత 35 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా వెంకటగిరి నియోజకవర్గంలో పలు గ్రామాలలో తమ వంతు ఎన్నో సేవలను అందించడం తో పాటు అంగన్వాడి భవనాలు, పాఠశాలలు, ఆస్పత్రులు వంటి ప్రభుత్వ భవనాలను కట్టించడం జరిగిందని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గంలోని కైవల్య , గుడ్డేరు నది లో రెండు సంవత్సరాలకు ఒకసారి పూడిక తీయడం జరుగుతుంది అని తెలిపారు. అందులో భాగంగా ఈ గ్రామ ప్రజల అభివృద్ధికి వారు తోడ్పాటు అందించడం గొప్ప విషయం అని, సేవా సంస్థ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎల్‌ఏ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, శ్రీనివాస సేవా సంస్థ తరపున గుండ్ల సముద్రంలోని 22 నిరుపేద గిరిజన గ్రామ ప్రజలకు ఇళ్ళ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యేతో కలిసి గ్రామంలోని పరిసరాలను పరిశీలించారు. గిరిజన గ్రామం ప్రజలకు ఇళ్ళ పట్టాలను, ఐదు మందికి చేపలు పట్టుటకు చేపలవలలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి తనూజ, మత్స్య శాఖ అధికారి నాగరాజు, హౌసింగ్ డి ఈ శ్రీనివాసరావు, తాసిల్దారు రాంబాబు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన, హెచ్చు తగ్గులు లేని విద్యుత్ సరఫరా లక్ష్యం : జేసీ శుభం బన్సల్

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లోని పలు విద్యుత్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంఖుస్థాపన కార్యక్రమాన్ని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చ్యువల్ పద్ధతి ద్వారా ప్రారంభించారు. అందులో భాగంగా సూళ్లూరుపేట మన్నారు పోలూరు నందు 220/132 విద్యుత్ ఉప కేంద్రం నందు శంఖుస్థాపన శిలా ఫలక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహణలో మాంబట్టు సబ్ స్టేషన్ కు రూ, 43.53 కోట్ల వ్యయంతో నూతనంగా 132/33 కె.వి విద్యుత్ ఉపకేంద్రం, నిర్మాణ శంకుస్థాపనను వర్చువల్ పద్దతి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ నాణ్యమైన, హెచ్చు తగ్గులు లేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేపడుతున్నారని, దీని వలన మాంబట్టు విద్యుత్ ఉపకేంద్రం నుండి మాంబట్టు సెజ్, అపాచి సెజ్, తడ, బి. వి.పాలెం, అక్కంపేట, కాదలూరు, సూళ్లూరుపేట పేట పారిశ్రామిక వినియోగదారులకు సూళ్లూరుపేట, తడ మండలాలలో గృహ, వ్యవసాయము నకు నాణ్యమైన విద్యుత్ ను అందించగలమని ఈ మాంబట్టు సబ్ స్టేషన్ వలన సుమారు 3 లక్షల మంది లబ్దిదారులకు ఉపయోగకరంగా ఉంటుంది అని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభమ్ బన్సల్, సూళ్లూరుపేట అర్‌డిఓ కిరణ్మయి, సూళ్లూరుపేట మాజీ శాసన సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ నరసింహా రావు, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ, ఎస్‌ఈ బివి శేషా రెడ్డి, డిఈలు బలరాం మూర్తి, బాలకేశవులు, రఘు నందన్, రవికుమార్, శ్రీనివాసులు రెడ్డి, సురేష్, జనార్దన్ రెడ్డి, హేమలత, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.





## టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడుకి
## ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాని దంపతులు

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్: టీటీడీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం తిరుపతి రఘునాథ రిసార్ట్స్‌లోని ఎమ్మెల్యే పులివర్తి నాని నివాసానికి గురువారం విచ్చేసిన టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుకి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నాని దంపతులు, టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడుకు పుష్ప గుచ్చం ఇచ్చి శాలువతో సత్కరించారు పులివర్తి నాని దంపతులు, బి.ఆర్.నాయుడు పులివర్తి నాని కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న అనంతరం పలు విషయాలపై ఇరువురు మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, వైకుంఠం శ్రీధర్ నాయుడు, ఏ మధు, బిరుదుల భాస్కర్ రెడ్డి, కత్తి సుధాకర్ గౌడ్, ఒంటి మునిశేఖర్ రాయల్, శ్రీనివాసులు, పరంధామ యాదవ్, ముదిరాజ్ చంద్ర, చిరంజీవి రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థి అదృశ్యం.. ఆందోళనలో తల్లిదండ్రులు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగమ నాయుడు పల్లి పంచాయతీ కురవకనేరి గ్రామానికి చెందిన కొగిల ఓసురయ్యకు మారుడు నంద కిషోర్ (12) గురువారం అదృశ్యమయ్యాడు. శ్రీకాళహస్తి పట్టణంలోని వివేకానంద స్కూల్లో 7వ తరగతి చదువుతున్న నందకిషోర్ గురు వారం ఉదయం ఇంటి నుంచి స్కూల్ కి వచ్చిన స్కూల్లో పుస్తకాల బ్యాగ్ పెట్టి వెళ్లిపోవడంతో స్కూల్ యాజమాన్యం తల్లిదండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు కంగారు పడుతూ చుట్టుప్రక్కల వెతికారు. ఆచూకి లభించకపోవడంతో శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## టూరిజం శాఖలో వందల కోట్ల అవినీతి!

**-దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**
**-జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ డిమాండ్**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్ :** గత వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో రూ.వందల కోట్ల అవినీతి జరిగిందని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శన ప్యాకేజీ పేరుతో టూరిజం శాఖ భారీ అవినీతికి పాల్పడినట్లు అనేక ఆధారాలు ఉన్నాయన్నారు. గతంలో టూరిజం శాఖ నుండి 24 బస్సులకు ప్రభుత్వం అనుమతి ఇస్తే.. తిరిగింది మాత్రం కేవలం 6, 7 బస్సులు మాత్రమేనని, కానీ లెక్కల్లో మాత్రం అన్ని బస్సులు తిప్పినట్లు, అన్ని హోటల్లో గదులను బుక్ చేసినట్లు డబ్బులు దండుకున్నారని మండిపడ్డారు. టూరిజం ముసుగులో అప్పటి వైసిపి నేతలు శ్రీవారి హుండీకి కన్నం వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులకు శ్రీవారి దర్శనం పేరుతో ప్రతిరోజు రూ.20 లక్షలు లూటీ చేశారని ఆరోపించారు. అప్పటి పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా, సీఎం కార్యాలయపు ఓఎస్డీ ధనంజయ రెడ్డి, టూరిజం అధికారి మల్లారెడ్డి, తిరుపతి టూరిజం డివియం గిరి రెడ్డి భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. గత వైసిపి పాలనలో టూరిజం దర్శన టికెట్ల దందాకు సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, వీటిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు,పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు సమర్పిస్తామని అన్నారు. టూరిజం టికెట్లపై జరిగిన కుంభకోణంపై తక్షణం సిఐడి విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కిరణ్ డిమాండ్ చేశారు.



## పిఎసిఎస్‌లలో రికార్డులు కంప్యూటరీకరణ పనులు పూర్తి చేయండి -జెసి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో జరుగుతున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ గురించి సహకార సంఘాల కమిషనర్, రిజిస్ట్రార్ ఎ.బాబు రాష్ట్రంలోని అన్ని జిల్లాల జాయింట్ కల్లెక్టర్లతో ఈరోజు సమీక్షా సమావేశం వర్చువల్ విధానంలో నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జెసి శుభం భన్సల్ తిరుపతి మాట్లాడుతూ జిల్లాలోని 58 పి.ఎ.సి.ఎస్.లలో రికార్డులు కంప్యూటరీకరణ పనులు జరుగుతున్నాయని, సదరు ప్రక్రియలో భాగంగా సంఘ సభ్యుల వివరాలు, లోన్లు, డిపాజిట్లు, ఇతర వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ నెల 30వ తేది లోపల అన్ని సంఘాల కంప్యూటరీకరణను పూర్తి చేయమని కమిషనర్ వారు ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా సహకార అధికారిణి ఎస్.లక్ష్మి, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, చిత్తూరు, నెల్లూరు జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడం ఉల్లాస్ లక్ష్యం

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :** నిరక్షరాస్యులుగా ఉన్న మహిళలను అక్షరాస్యులుగా మార్చడానికి మన అందరి బాధ్యత అని ఏవో రఘురామయ్య అన్నారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం, నిరక్షరాస్యత నిర్మూలనలో భాగంగా మహిళలను చైతన్యవంతం చేసేందుకు అక్షర జ్ఞానం అందించాలని ఉద్దేశంతో “ఉల్లాస్ “ అనే పథకం పేరుతో మహిళలను అక్షరాస్యులుగా మార్చాలని అన్నారు.ప్రతి సిసి, వివో ఏ,అంగన్వాడి కార్యకర్త లు రోజులు రెండు గంటలు విద్యాభ్యాసానికి కేటాయించి,రాబోవు మార్చి నెలలోపు 370 మంది మహిళలను,పొదుపు గ్రూపు సభ్యులను అక్షరాస్యులుగా మార్చే లక్ష్యంగా పనిచేయాలని తెలియజేశారు.అక్షర బోధనతోపాటు డిజిటల్ అక్షరాస్యత గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, వెలుగు ఏపీఎం మునిరాజా,ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత,సీసీలు పోలమ్మ,ఉషరాణి,ధనమ్మ, మణెమ్మ,జమున,వివో ఏలు పాల్గొన్నారు.



# అవగాహనతో క్యాన్సర్ నివారణ సాధ్యం : ఎమ్మెల్యే ఆరణి

**- ప్రపంచ కాన్సర్ డే అవగాహన ర్యాలీలో**
**సంయుక్తంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఆరణి**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నేడు ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని, ముందు జాగ్రత్త చర్యలు పాటించడం ద్వారా క్యాన్సర్ వ్యాధి నివారించవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం ఉద యం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఉదయం స్విమ్స్ ఆసుపత్రి ఎంట్రన్స్ వాల్మీకి విగ్రహం వద్ద క్యాన్సర్ అవగాహన ర్యాలీలో కలెక్టర్, ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఎన్‌యుహెచ్‌ఎం స్టేట్ నోడల్ ఆఫీసర్ డా. జె.విజయలక్ష్మి డీఎంహెచ్ఓ డా. శ్రీహరిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో నమోదవుతున్న మరణాలలో క్యాన్సర్ బారిన పడి 5వ వంతు మరణాలు క్యాన్సర్ ద్వారా సంభవిస్తున్నాయని, వీటిలో వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులతో మరణిస్తుస్తున్నారని, ముఖ్యంగా రొమ్ము, నోటి, సర్వైకల్ క్యాన్సర్‌ను ముందుగా స్క్రీనింగ్ చేసి అరికట్టవచ్చని తెలిపారు. కొంతమంది క్యాన్సర్ కారక లక్షణాలు ఉన్నప్పటికీ అవగాహన లేక సరైన సమయానికి చికిత్స అందక చాలా మంది ప్రాణాలు కోల్పో




తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధి, నివారణ మార్గాల పై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలి పారు. వైద్య సిబ్బంది అందరూ ఇంటింటికి వెళ్లి పై తెలిపిన మూడు రకాల క్యాన్సర్లకు సంబంధించి స్క్రీనింగ్ తో పాటు బిపి, డయాబెటిస్ లను కూడా స్క్రీనింగ్ చేయాలని తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్,సర్వైకల్ క్యాన్సర్ అనేది 18 ఏళ్ల నుంచి 45 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారిలో ఎక్కువగా కనిపిస్తోందని, ఈ లక్షణాలు కల వారిని ముందుగానే స్క్రీనింగ్‌లో గుర్తించి దగ్గరలో ఉన్నటువంటి ఏరియా ఆసుపత్రి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కి తీసుకెళ్లి ముందుగా చికిత్స అందించాలని అందుకు సంబంధించిన రేడియోథెరపీ గానీ, కీమోథెరపీ గానీ చేయించాలని అన్నారు. ఈ చికిత్సలను ప్రభుత్వం ఉచితంగా రుయా, స్విమ్స్ ఆసుపత్రులో అందుబాటులో ఉంచిందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ఈ రోజున క్యాన్సర్ కు సంబంధించిన అవగాహన ర్యాలీనీ తిరుపతి పట్టణంలో నిర్వహించారన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. ఈ క్యాన్సర్ నివారణ చర్యలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించి చికిత్స అందించాలని తెలిపారు. క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించి నివారణ దిశగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రుయా, సిమ్స్ ఆస్పత్రుల సుపరింటెండెంట్లు డా. రవి ప్రభు, డా. రామ్, ఆర్ఎంఓ డా. కోటిరెడ్డి, మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా. చంద్రశేఖర్, స్విమ్స్ క్యానర్ విభాగ నోడల్ ఆఫీసర్ డా.నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ (పీఆర్ఓ) రాజశేఖర్, ఒమేగా, టాటా క్యాన్సర్ హాస్పిటల్ వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాణ స్వీకారం చేసిన
# ముగ్గురు ధర్మకర్తల మండలి సభ్యులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయంలోని గరుడాళ్వార్ సన్నిధి వద్ద భాను ప్రకాశ్ రెడ్డి, సుచిత్ర ఎల్లా, ముని కోటేశ్వర రావులు పాలకమండలి సభ్యులుగా ప్రమాణం చేశారు. దగ్గరుండి వీరి వద్ద టీటీడీ అదనపు ఈవో ఏవీ వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో పాలకమండలి సభ్యురాలు వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాధాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల భానుప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కొరకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. 2019- 24 వరకు తిరుమలలో అనేక ఉల్లంఘనలు జరిగాయన్నారు. తిరుమలలో రాజకీయ ప్రసంగాలు చేయకూడదని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడితే కేసు నమోదు చేసేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. ధార్మిక విషయాలు తప్పా మారే విషయాన్ని మాట్లాడకూడదన్నారు. భక్తుల ఇబ్బందులను గుర్తించి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. పురాతన మండపాలు పునఃనిర్మాణం చేపడుతామన్నారు. అనంతరం పాలకమండలి సభ్యురాలు సుచిత్ర ఎల్లా మాట్లాడుతూ టీటీడీ అధికారులు, చైర్మన్‌తో కలసి కట్టుగా పనిచేస్తానని అన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యం కల్పించాలని కృషి చేస్తామని తెలిపారు.

## తిరుమలలో డంపింగ్ యార్డును పరిశీలించిన టీటీడీ చైర్మన్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలోని కాకుల మాను దిబ్బ వద్ద ఉన్న డం పింగ్ యార్డును గురు వారం ఉదయం టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు పరిశీలించారు. చెత్త సేకరణ, తడి చెత్త, పొడి చెత్త విభజన, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వీజీవో సురేంద్ర పాల్గొన్నారు.

## నేడు తెలుగు గంగానీరు విడుదల చేయనున్న ఎమ్మెల్యే నెలవల

**- ఎమ్మెల్యేని కలిసిన మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు**

**ఓజిలి, మేజర్‌న్యూస్ :** సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ చేతుల మీదుగా శుక్రవారం తెలుగు గంగా కాలువ నీరు విడుదల చేయడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల పూడి విజయ్ కుమార్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నీ గురువారం సులూరుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని . మండలంలో 7000 ఎకరాలు వరి సాగు రైతులు చేస్తున్నారని నీరు లేని దానివల్ల వరినట్లు వేయడానికి చాలా కష్టంగా ఉంద తెలుగు గంగా నీరు వదిలితే రైతులు నార్లు వేసుకోవడానికి తెలుగు గంగా కాలువ నీరు విడుదల చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ని కోరడం జరిగిందని మండల అధ్యక్షులు గుజ్జుల పూడి విజయ్ కుమార్ నాయుడు తెలిపారు. తెలుగు గంగ నీరు వదలడం ద్వారా 7000 ఎకరాలకు రైతులు నాట్లు వేసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగిందని. ఎమ్మెల్యే స్పందిస్తూ తెలుగు గంగా ఈ ఈతో మాట్లాడుతూ తెలుగు గంగ కాలువ నీరు విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం తెలుగంగ నీరు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ చేతుల మీదుగా తెలుగు గంగ కాలువ నీరు విడుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని రైతులు ,తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు మండల అధ్యక్షులు గుజ్జుల పూడి విజయ్ కుమార్ నాయుడు తెలిపారు. ఎమ్మెల్యేకి మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## నేటి దినపత్రిక సూర్య కథనానికి భారీ స్పందన
# బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ అధికారులు మెరుపు దాడులు

**సూళ్లూరుపేట/తడ, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట, తడ మండలాల్లో బెల్ట్ షాపులపై ఎక్సైజ్ అధికారులు "నేటి దినపత్రిక సూర్య"తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైన పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు అనే కథనానికి ఎక్సైజ్ అధికారులు స్పందించి సులూరుపేట తడ మండలాల్లో బెల్టు షాపులపై మెరుపు దాడులు చేశారు. సులూరుపేట ,తడ, మండలాల్లోని అన్ని గ్రామాల్లో బెల్ట్ షాప్ లో నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జైలుకు పంపుతామనిఎక్సైజ్ శాఖ అధికారులు హెచ్చరించారు. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.






## అండగుండాల గ్రామంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

**తడ, మేజర్ న్యూస్:** తడ మండలంలోని అండగుండాల గ్రామంలో తిరుపతి స్విమ్స్ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ కాలేజ్ తరపున క్యాన్సర్ ఇర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. తిరుపతి జిల్లాని క్యాన్సర్ రహిత జిల్లాగ చేయాలనీ లక్ష్యంతో క్యాన్సర్ని ప్రాథమిక దశలో గుర్తుంచి చికిత్స అందించడం జరుగుతుంది అని స్విమ్స్ డిఫ్ఎంఓ, తడ మెడికల్ ఆఫీసర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించి వైద్యంతో పాటు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

## మంత్రి అనగాని జిల్లా పర్యటన వాయిదా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఈనెల 10, 11వ తేదీల్లో జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పర్యటించాల్సి ఉండగా, అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో జిల్లా పర్యటన వాయిదా పడినట్లు మంత్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 11 నుంచి అసెంబ్లీ సమావేశలు జరుగుతున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా పర్యటనను వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. తదుపరి పర్యటన షెడ్యూల్ ను త్వరలోనే వెల్లడిస్తానని మంత్రి తెలిపారు.

## రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా రాజ్య పురస్కార్ సర్టిఫికెట్ అందుకున్న శ్రీకాళహస్తి స్కౌట్ విద్యార్థి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ అవతరణ దినోత్సవం సందర్భంగా విజయవాడ భవన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గవర్నరు అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా హాజరై రాష్ట్ర వ్యాప్తంగా 10 మంది స్కౌట్స్ విద్యార్థులను ఎంపిక చేసి రాజ్య పురస్కార్ సర్టిఫికెట్లను అందజేశారు. శ్రీకాళహస్తి బాబూ అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న సి. ఎస్. శ్రీనివాసులును ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి ఎంపిక చేయడంతో గవర్నరు అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా సర్టిఫికెట్ అంపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ రాష్ట్ర ముఖ్య కమిషనర్ విజయ రామరాజు. కార్యదర్శి మేరీ చంద్రిక. శ్రీకాళహస్తికీ చెందిన స్కౌట్ మాస్టర్ ఎస్ కె అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## దుకాణాల ముందు మురికి తొలగించండి



**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో మురుగు కాలువల్లో తొలగిస్తున్న చెత్త తొలగించడంలో పురపాలక సంఘం అధికారుల అలక్ష్యంపై దుకాణదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేస్తున్నారు. అయితే ఈ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ కాలువల నుంచి తీసిన పూడికను తొలగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు దుకాణదారులు ఆవేదన చెంతున్నారు. దుకాణాల ముందు కాలువల్లోని చెత్త ఉండడంతో వ్యాపారాలు దెబ్బతింటున్నట్లు వాపోతున్నారు. గూడూరు ముఖద్వారం వద్ద నుంచి పట్టణంలోని పలు కాలువల్లో పూడిక తీస్తున్నారు. అయితే దుకాణాదారు ఎంతో కొంత ఇస్తే వెంటనే తొలగించడం లేదంటే ఇష్టం వచ్చినపుడు తొలగిస్తున్నట్లు వాపోతున్నారు. ఇకనైన పురపాలక సంఘం అధికారులు పూడిక తీసిన చెత్తను దుకాణాల ముందు తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు.

## భూ సమస్యలు పరిష్కరించుకోండి



**గూడూరు, మేజర్‌న్యూస్:** భూముల రీ సర్వేలో వచ్చిన సమస్యల పరిష్కారం ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వే గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు. గురువారం గూడూరు మండలం కాండ్ర గ్రామంలో జరిగిన రీ సర్వే ప్రాజెక్ట్ గ్రామ సభలో పాల్గొని గ్రామం నందు రీ సర్వే లో వచ్చిన తప్పులను సరిచేయుటకు మరియు మ్యూటేషన్ అవసరమైన వారికి మ్యుటేషన్ చేయించుకునే విషయమై సూచనలు చేశారు. ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలపై అర్జీలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, సర్వేయర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం డ్యాం నీరు వృథా

**- చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు - సత్వరం లీకేజీని అరి కట్టాలి**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** జిల్లా కుచెందిన ఏకైక సాగు నీటిప్రాజెక్టుయైన కృష్ణాపురం డ్యాం నీళ్లు వృథా అవుతున్నా జిల్లా ఇరిగేషన్ అధికారులు అలసత్వం వహించడం దుర్మార్గమని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.జనార్ధన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజ్ లు విమర్శించారు. గురువారం కార్వేటి నగర సమీపంలోని కృష్ణాపురం ప్రాజెక్టును రైతు సంఘం, సిపిఐ ప్రతినిధి బృందం సందర్శించగా ఇరిగేషన్ అధికారుల నిర్వాకం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. చిత్తూరు జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొని ఖరీఫ్ లో సైతం 25 శాతం పంట వేయని దుస్థితి నెలకొని ఉందని, వర్ష పు నీటితో నెలకొని ఉన్న ఈ ప్రాజెక్టు సైతం గేట్లు మరమ్మత్తులు చేయని కారణంగా నీరు వృధాగా వెళుతున్నాయని వారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వెంటనే శాఖ నీటిపారుదల శాఖ అధికారులను అప్రమత్తం చేసి లీకేజి అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో రైతాంగం ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు శ్రీరాములు, వేలన్ తదితరులు పాల్గొన్నారు.

## శాప్ చైర్మన్‌కు జూడో సంఘం అభినందనలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో స్పోర్ట్స్ కోటలో రిజర్వేషన్ పెంచేందుకు కృషి చేసిన శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడుకు జూడో సంఘం అభినందనలు తెలిపారు. ఈ మేరకు గురువారం రవి నాయుడు కార్యాలయంలో ఆయనను రాష్ట్ర జూడో సంఘం కోశాధికారి చీనేపల్లి కిరణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి భగవద్గీతను బహు గురించి ఘనంగా సత్కరించారు. తిరుపతిలోని క్రీడా మైదానాలు అక్రమాలకు గురయ్యాయని, వాటిని తిరిగి క్రీడాకారులకు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కిరణ్ కుమార్ కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన శాప్ చైర్మన్ ఈ విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడుతో చర్చించి క్రీడా మైదానాల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## కాకాణికి జన్మదిన శుభాకాంక్షలు



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కి సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి 60 వ హృదయ పూర్వక ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.నెల్లూరు లోని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే అందించారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమం లో సూళ్లూరుపేట మండల పరిషత్ అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాత,శిశు మరణాలు నివారించడమే ప్రధాన లక్ష్యం

### - డీఎంహెచ్ఓ ప్రభావతి దేవి



**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్.** మాతృ శిశు మరణాలు నివారించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఒ ప్రభావతి దేవి తెలిపారు. గురువారం నగరం లోని స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు శిశువుల సంరక్షణ దినం అవగాహనలో భాగంగా జిల్లా లీగల్ సెల్ అథారిటీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హిమబిందు కుమారి మేరీ సీనియర్ అడ్వకేట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ శిశువుల సంరక్షణలో ఏటువంటి సేవలు అందించాలి , వాటికి అనుగుణంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, "మాతృ మరణాలు శిశు మరణాలు నివారించుటయే ముఖ్య లక్ష్యం". అనంతరం డాక్టర్ లత మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతపై, వ్యాధి నిరోధిక టీ కాల ప్రాముఖ్యత పై, పౌష్టికాహారము పై , టీనేజ్ ప్రెగ్నెన్సీ ల పై, జననీ సురక్ష, పిఎంవివివై ,పీఎం ఎస్ఎంఎ పై వివరించారు. తదనంతరం పబ్లిక్ ప్రాసిక్యూటర్ హిమబిందు మాట్లాడుతూ ఆర్టికల్ 23 క్రింద పిల్లల్ని పని నిమిత్తం ఇంటివద్దలో పని చేయించుకోకూడదని తద్వారా శిక్షా ర్హం అని తెలిపారు. సీనియర్ అడ్వొకేట్ కుమారి మే రి మాట్లాడుతూ మూఢనమ్మకాలతో శిశు మరణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఐసిడియస్ నోడల్ అధికారి జయంతి మాట్లాడుతూ మనమిచ్చేటటువంటి సేవలు క్వాలిటీగా ఇచ్చినట్లయితే మాత శిశు మరణాలు తగ్గించవచ్చు అన్నారు. అవగాహనతోటి అందరూ మాత శిశు మరణాలను తగ్గిద్దామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కే కోఆర్డినేటర్ డాక్టర్ శిరీష, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శివ శంకర్, డాక్టర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు పరీక్ష క్యాన్సర్ రక్ష : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

**గుడిపాల, మేజర్ న్యూస్:** స్క్రీనింగ్ పరీక్ష ద్వారానే క్యాన్సర్ పై విజయం సాధ్యమవుతుందని డాక్టర్ సంధ్య తెలిపారు. గురువారం గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతు ప్రతి గ్రామ పరిధిలో కూడా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో సిబ్బంది అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ఇంటి వద్ద ఉచితంగా క్యాన్సర్ పరీక్ష చేస్తారని వీటిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. ముందస్తూ పరీక్షలు క్యాన్సర్ నుండి రక్ష అని తెలిపారు. మగవాళ్ళు మద్యపానం, ధూమపానం, పాన్ పరాక్ గుట్కా ,తంబాకు ,బీడీ, సిగరెట్లు అలవాటు మానుకోవాలని సూచించారు. ప్రతి పౌరుడు దుర అలవాట్లకు దూరంగా ఉండాలని క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్ సంధ్య సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్ర మహేష్, సిబ్బంది అనూష, వెంకటేష్, చంద్రశేఖర్, సరస్వతి, ఉమా, సుజమ్మ ,పాల్గొన్నారు.

## మండల అభివృద్ధిపై టీడీపీ ఇన్చార్జ్ సమీక్ష



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలో పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నందు పుంగునూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చల్ల రామచంద్రారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులతో మండల అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు మండలంలోని అన్ని పంచాయతీల ఉపాధి హామీ వర్క్ ల ద్వారా జరుగుతున్న పనుల వివరాలు గురించి ఏపీవో ,ఫీల్డ్ అసిస్టెంట్ ఆయనకు తెలియజేశారు ఉపాధి హామీ ద్వారావర్కులు సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు ఒక గ్రామంలో 15 నుండి 20 కుటుంబాలు మాత్రమే ఉపాధి హామీలో పనిచేస్తున్నారని ఈ సంఖ్యను మరింత పెంచిపనులను వేగవంతం చేయడానికి ఎక్కువ మంది ఉపాధి హామీకూలీలను ఉపయోగించుకొని మండలంలోని పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలా మాధురి, తాసిల్దార్ రాము, ఏపీ ఓశివ, ఏ పి ఎం కృష్ణప్ప,టెక్నికల్ అసిస్టెంట్లు, వెలుగు సీసీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు అధికారులు,తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు మాధవరెడ్డి , సివిరెడ్డి,వెంకట ముని, పోలీస్ గిరి, ఆర్ వి టి బాబు, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మోపురి మోహన్ ,గంగాధర్ జనసేన నాయకులు పగడార రమణ, మండల అధ్యక్షులువిరుపాక్షి, చైతన్య, చిన్న రాయల్, రాంపల్లి శీన,బాల పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇళ్ల మధ్యలో సెల్ టవర్ వద్దని మహిళలు నిరసన

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీలోని చిన్నమసీదు వీధిలో ఇళ్ల మధ్యలో జియో సెల్ టవర్ నిర్మాణం చేస్తున్నారని మహిళలు గురువారం నిరసన తెలియజేశారు. బీడీ పని చేసుకుని జీవిస్తున్నామని తెలిపారు. దీనికి తోడు సెల్ టవర్ నిర్మాణం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఇక్కడ సెల్ టవర్ నిర్మాణం చేయరాదని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. అయితే రాత్రికి రాత్రే దౌర్జన్యంగా పనులు మొదలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని సెల్ టవర్ పనులను నిలిపివేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.





## రేషన్ బియ్యం మాయంపై విచారణ

**కోట, మేజర్ న్యూస్:** కోటలోని శ్యామసుందరపురం రేషన్ దుకాణంలో సుమారు 3500 కిలోల బియ్యం మాయం ఈ విషయం తెలుసుకొని తక్షణమే కోట రెవిన్యూ అధికారులు స్పందించారు. బుధవారం సాయంత్రం కోట తహసీల్దార్ జయజయరావు, సీఎస్ఓటీ మల్లికార్జున్, ఆర్ఎ మధులత గ్రామంలో సమగ్ర విచారణ జరిపారు. గత రేషన్ డీలర్ నాగలక్ష్మికి పలు ప్రశ్నలు వేసి వివరాలు ఆరా తీశారు. 3,300 కేజీల రేషన్ బియ్యం, 252 ప్యాకెట్ల చక్కెర, ఎండీఎం బియ్యం 1,560 కేజీలకు లెక్కల్లో తేడా ఉన్నట్లు గుర్తించారు. నాగలక్ష్మిపై కేసు నమోదు చేయడంతో పాటు జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేస్తామని అధికారులు తెలిపారు.

## క్యాన్సర్ వ్యాధిని కట్టడి చేద్దాం... డాక్టర్ చంద్రకళ

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** అంటూ రహిత వ్యాధుల్లో ఒకటైన క్యాన్సర్ వ్యాధిని కట్టడి చేద్దాం అని డాక్టర్ చంద్రకళ అన్నారు. గురువారం వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా దొరవారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. క్యాన్సర్ వ్యాధిని కట్టడి చేయడానికి ఆరోగ్య సిబ్బంది, అవగాహన కార్యక్రమాలతో పాటు అనుమానితులను గుర్తించి ప్రాథమిక దశలోని వైద్యం అందించే క్యాన్సర్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని తెలియజేశారు. పొగాకు సంబంధ పలు రకాల వాటిని ఉపయోగించకూడదని, మద్యపానం వంటివి సేవించరాదని ప్రధానంగా నోటి క్యాన్సర్ రావడానికి గుట్కా, తిరంగా, హాన్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సంపూర్ణమ్మ, హెల్త్ డిజిటల్ మైథిలి, స్టాఫ్ నర్స్ వనజ, ఎల్ టి మురళి, ఏఎన్ఎం వెంకమ్మ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, వెంకటయ్య, ఫార్మసిస్ట్ మమత, ఎఫ్ ఎన్ ఓ నాగమ్మ, ఆశ వాలంటర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.



## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ వ్యాధిపై ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేస్తూ రొంపిచెర్ల పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం జాతీయ క్యాన్సర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని గుర్తించడం చాలా కష్టమన్నారు. 30 సంవత్సరాలకు పైబడిన వారు 6 నెలలకు, సంవత్సరానికి ఒకసారి క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అలాగే క్షయ వ్యాధుల రాకుండా 60 సంవత్సరాలు పైబడిన వారు అడల్ట్ బీసీజీ ఇంజక్షన్ వేసుకోవాలన్నారు. ప్రజలకు వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ నెల 14 నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ కాంతమ్మ, సూపర్వైజర్ పంకజ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలం లోని పెద్ద కొండా మారి పంచాయతీ కోటూరు సమీపంలోని ఆరోగ్యం ది శాక్రెట్ గ్రోవ్ హెల్త్ సెంటర్ నందు 8 వతేది శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. మదనపల్లి వద్ద గల స్వస్థ ఆసుపత్రి వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రసూతి వైద్య విభాగం నిపుణులు దంత వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు వస్తున్నారు. వైద్య శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేస్తారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సమస్త అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ నరేష్ తెలియజేశారు.

## ఈ ప్రభుత్వం అడిషనల్ క్వాంటం పై దృష్టి సాధించాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక లక్ష్మీ నగర్ కాలనీలో ఉన్న పెన్షనర్ కార్యాలయం నందు గురువారం సంఘం అధ్యక్షులు రత్నారెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ ప్రభుత్వం అడిషనల్ క్వాంటం పి ఆర్ సి లపై దృష్టి సాధించాలని కోరారు. సీనియర్ సిటిజనులకు కార్డులు పొందుట ఆయుష్మాన్ భారత్ కార్డులో పెన్షనర్లకు గతంలో నుండి రావలసిన బకాయిలు పాత అడిషనల్ క్వాంటం శాతాన్ని పునరుద్ధరించాలని 12వ పిఆర్సి వేసి ఐ ఆర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగా సంఘంలో సభ్యులుగా చేరినవెంకటేష్, హరినాథ్, శివకుమార్ లనుపరిచయం చేశారు. ప్రస్తుత కార్యదర్శి అనారోగ్యం కారణంతో సమావేశానికి హాజరు కాలేకపోవడం వలన తాత్కాలిక కార్యదర్శిగా దొరస్వామి నియమించడం జరిగిందన్నారు. అనంతరం ఉపాధ్యక్షులు గురుమూర్తి మాట్లాడుతూ....ఆదాయపు పన్ను పరిధిలో ఉన్న సభ్యులు సేవింగ్స్ పిల్లల ట్యూషన్ ఫీజు ఇతర ఇతర తగు ఫార్మాతో ఎస్ టి ఓ కు సమర్పించి పన్ను మినహాయింపు పొందాలని అలాగే ప్లే స్లిప్ దిద్దుబాటు చేసుకోవాలని 11వ పిఆర్సి పికేషన్ కాపీలు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. అనంతరం కార్యదర్శి దొరస్వామి మాట్లాడుతూ....తనను ఎన్ను కున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ దవనముని, విజయ్ కుమార్, రాజన్న, జైపాల్, శేఖర్, సుబ్బన్న, పొన్నుడి, పాపయ్య, సిద్ధ మనోహర్, గోవిందరాజులు, కన్నయ్య, రాజారెడ్డి, కస్తూరి, ధర్మయ్య, శ్రీనివాసులు, దొరస్వామి నాయుడు, మురళీధర్, వెంకటేష్, నాగభూషణం, సుబ్రహ్మణ్యం, భాస్కర్, శ్రీనివాసులు, రామ్మూర్తి, కోటేశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘం పతి మహిళ చదువుకోవాలి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలంలో ఉన్న డ్వాక్రా సంఘంలో ఉన్న మహిళలందరూ చదువుకోవాలని ఎంపీడీవో చంద్రమౌళి కార్వేటినగరం మండల కేంద్రంలో ఉన్న వెలుగు సమావేశ మందిరంలో ఉల్లాస్ ప్రోగ్రామ్ ద్వారా వయోజన విద్య అమలులో భాగంగా అందుకు నియమించబడిన స్వచ్ఛంద వాలంటీర్లు, సంఘమిత్రలకు శిక్షణనిచ్చారు. సదరు శిక్షణ నందు మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్ మనోజ్ కుమార్ వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి : డీఎంహెచ్ఓ ప్రభావతి దేవి



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి దేవి తెలిపారు. గురువారం నగరం లోని స్థానిక జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నుంచి గాంధీ విగ్రహం వరకు చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఒ ప్రబావతి దేవి ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఈఎంహెచ్వో మాట్లాడుతూ స్త్రీ , పురుషుల్లో అసంక్రమణ వ్యాధులైన మధుమేహం ,రక్తపోటు, పక్షవాతం, క్యాన్సర్ వ్యాధులు అవగాహనలో 18 సంవత్సరముల పైబడిన వారిలో ఇంటింటా పరీక్షలు జరిపి సకాలంలో త్వరితగతిన వ్యాధులు గుర్తించి నివారణ చర్యలు చేపడితే మరణాల శాతాన్ని నివారించవచ్చు అన్నారు. ఈ అసంక్రమణ వ్యాధులకు చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గం అన్నారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, వాటి నివారణలో ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులు వాడకుండా ఉండటం, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను మాత్రమే భుజించటం, జీవనశైలి మార్పుతో నడక ,యోగ, ధ్యానం లాంటి వాటితో ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. పై విషయాలపై ప్రతి ఒక్కరు ముందుగా తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్వో వెంకట ప్రసాద్, సూపర్డెంట్ అరుణ్ కుమార్, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష, ఏపీడమాలజిస్ట్ శ్రీవాణి, వైద్య అధికారులు ,అపోలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశించిన విధుల్లోకి తీసుకోలేదని సంఘమిత్రలు నిరసన

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** హైకోర్టు ఆదేశించిన తమను విధుల్లోకి తీసుకోలేదని సంఘమిత్రలు స్త్రీ శక్తి భవనం ఎదురుగా గురువారం



నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్రులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలాంటి తప్పు చేయకుండా తమను అన్యాయంగా తొలగించడం పై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశామని తెలిపారు. అయినా న్యాయం జరగలేదని హైకోర్టుకు వెళ్ళామని తెలిపారు. కోర్టు తప్పు లేకుండా సంఘమిత్ర లను ఎలా తొలగిస్తారని వారిని యథావిధంగా విధుల్లో కొనసాగించాలని హైకోర్టు అధికారులు ఆదేశించిన న్యాయం జరగడం లేదని వాపోయారు. పది రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా కనికరించడం లేదని అన్నారు. మండలంలో 14 మంది సంఘమిత్ర లను తొలగించారని చెప్పారు. తామందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్రులు గీత, రష్యా బేగం, ప్రమీల, ఉదయభాను, ధనలక్ష్మి, గీతారాణి, సుబ్బరత్న తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులకు నైపుణ్యత పెంపుదలపై శిక్షణ



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచకులు కార్యాలయం నందు సూళ్లూరుపేట సబ్ డివిజన్ విఏఎస్, ఏఈఓఎస్, వ్యవసాయ అధికారులకు గురువారం సూళ్లూరు పేట ఏడిఏ జి అనిత ఆధ్వర్యంలో నైపుణ్యత పెంపుదల మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వనరుల కేంద్రం ఏ డిఎ లక్ష్మి, ఏవో శశిధర్ మరియు సూళ్లూరుపేట ,తడ, దొరవారి సత్రం వ్యవసాయ అధికారులు ఎన్ కవిత, ఏ జ్యోతిర్మయి, జీ కిరణ్ మరియు మూడు మండలాల వి ఏ ఏ లు, ఏ ఈ ఓ లు హాజరైనారు. అనంతరం ఏ డి ఏ లక్ష్మి మాట్లాడుతూ రబీ సీజన్లో జరుగుతున్న ఐ ఎన్ డి జి ఏ పి పొలంబడులో చేయు పద్ధతులు గురించి వివరించారు. ఈ పొలంబడి ద్వారా వచ్చిన దిగుబడిని సర్టిఫికెట్ ఏజెన్సీ తో ఎఫ్ పి ఓ ద్వారా సర్టిఫై చేసి మంచి క్వాలిటీ ధాన్యమును సరఫరా చేయడంతో జిడిపి ని పెంచడంలో అగ్రికల్చర్ పాత్ర పెరుగుతుందని అన్నారు. ఏవో శ్రీధర్ మాట్లాడుతూ ఊరిలో పురుగులు తెగుళ్లు గురించి అవగాహన కల్పించారు మరియు నివారణ చర్యలు కూడా క్షుణ్ణంగా వ్యవసాయ అధికారులకు తెలిపారు.

## వాకాడులో వాహనాలు తనఖీ



**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్ సర్కిల్ వద్ద గురువారం వాకాడు సబ్ ఇన్‌స్పెక్టర్ నాగబాబు తన బృందంతో వాహనాలను తనిఖీ చేశారు. ఆటోలు బైక్లు, లారీలు ఆపి లైసెన్సులను తనిఖీ చేశారు, లైసెన్సు లేని వాహనాలకు చలాన్ వేశారు. వాకాడు ఎస్సై నాగబాబు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధన ప్రకారం లైసెన్స్ లు ఉన్న వాహనాలకు అలాంటి ఫైలు లేకుండా పంపిస్తున్నామని, లైసెన్స్ లేని వాహనాలకు అపరాధం చాలా ద్వార వేస్తున్నామన్నారు, ఎస్సై వెంట సిబ్బంది సురేష్ బాబు షేక్ మస్తాన్ తదితరులు ఉన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన వెదురుకుప్పం మండలం గొడుగు చింత సమీపం లోని రంగారెడ్డి చెరువులో జరిగింది. మృతుని కుటుంబీకులు గురువారం వెదురు కుప్పం పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై వివరాల మేరకు దిగువ పల్లాలు కు చెందిన మహేష్ మామిడి తోటలో అదే గ్రామానికి చెందిన సుబ్బరామయ్య (65) పనిచేస్తుండేవారు. బుధవారం సాయంత్రం మహేష్, రామకృష్ణారెడ్డి, నరసింహారెడ్డిలతోపాటు సుబ్బరామయ్యను చేపల వేటకు మండలంలోని గొడుగు చింత సమీపంలోని రంగారెడ్డి చెరువు వద్దకు తీసుకెళ్లారు. చేపలు పట్టే ప్రయత్నంలో సుబ్బరామయ్య నీటిలో మునిగి కనబడకపోవడంతో అతనితో వచ్చిన వ్యక్తులు కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. సమాచారం మేరకు కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్లి పరిశీలించగా దుస్తులు చెరువుగట్టు పై ఉండడంతో సుబ్బరామయ్య నీటిలో మునిగిపోయినట్లు గుర్తించారు. చెరువును పూర్తిగా పరిశీలించగా నడి చెరువులో మృతదేహం తేలడంతో వెదురు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుని కుమారుడు మునయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వ వైద్యశాలకు శవ పరీక్ష నిమిత్తం తరలించినట్లు ఎస్సై వెంకటసుబ్బయ్య తెలిపారు.

## 400 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం



**గుడిపాల, మేజర్ న్యూస్:** రాసనపల్లె అటవీ ప్రాంతంలో నాటు సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు రాసనపల్లి అటవీ ప్రాంతంలో సుమారు 400 లీటర్లు నాటు సారా కాస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ రామ్మోహన్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేయగా, 400 లీటర్లు సారా ఊటను తమ సిబ్బందితో కలిసి ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు .దీనిపై సమగ్ర విచారణ జరిపి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా గ్రామాలలో అటవీ ప్రాంతంలో నాటు సారా తయారు చేస్తున్నట్లు తమ దృష్టికి తెలిపితే, వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.

# తిరుపతి రూరల్ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా

**రూ.3కోట్లతో డ్రైనేజ్ పనులు, ఒక కోటి రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణం చేపడతాం...**

**నాడు నేడు పనులతో కాంట్రాక్టర్లుకు లబ్ధి**

**తిరుపతి రూరల్ మండలానికి సంబంధించి మూడు బ్రిడ్జిల నిర్మాణానికి టీటీడీ నిధులు కొంతమంది అడ్డుకున్నారు**

**తిరుపతి రూరల్ మండలం సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పులివర్తి నాని**



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలోని తిరుపతి రూరల్ మండలాన్ని ఆదర్శవంత మండలంగా తీర్చి దిద్దుతామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. గురువారం తిరుపతి ఎంపీడీవో కార్యాలయంలో రూరల్ మండలం సర్వసభ్య సమావేశం జరిగింది. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ మూడు కోట్ల రూపాయలతో డ్రైనేజీ కాలువలు, యు డి సి పనులు అలాగే ఒక కోటి రూపాయలు తో సిసి రోడ్ల పనులు చేపడతామన్నారు. తిరుచానూరులోనే డ్రైనేజ్, డంపింగ్ యార్డ్, కాలువల పూడికి తీత, త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు.



అలాగే వేదంతపురం గోపాల్ కృష్ణ ఆయిల్ ఫోర్ నుండి చెంచులక్ష్మి కాలనీ వరకు రోడ్డు పనులను చేపడతామన్నారు. మఠం భూముల సమస్యపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామన్నారు. కాలువలు వాగులపై నిర్మాణానికి అనుమతులు ఇస్తే అధికారులు సస్పెండ్‌కు గురవుతారని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో నాడు నేడు పనులు కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరిందని విమర్శించారు. అలాగే తిరుపతి రూరల్ మండల ప్రాంతంలో మూడు బ్రిడ్జిల నిర్మాణానికి టీటీడీ నిధులు కేటాయించమని అడిగితే కొంతమంది నిధులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారని వాపోయినారు, అయినప్పటికీ బ్రిడ్జిల నిర్మాణంపై టిటిడి అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్టుగానే ఒకటో తారీకు కి పెన్షన్లు వస్తున్నాయని, అలాగే అన్న క్యాంటీన్, దీపం పథకం, డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు తిరుపతి రూరల్ మండలాన్ని ఆదర్శవంతం మండలంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

**20.8 కేజీల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం**

**తమిళనాడు, కర్ణాటకకు చెందిన నలుగురిని అదుపులోకి తీసుకున్న సూళ్లూరుపేట సిఐ, తడ ఎస్సై**



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద వివిధ రకాల బ్యాగులలో గంజాయిని చెన్నైకి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్న నలుగురు నిందితులను సూళ్లూరుపేట సీఐ ఎం మురళీకృష్ణ తడ ఎస్సై కె.కొండప్ప నాయుడు గురువారం అదుపులోకి తీసుకున్నారు. నాయుడుపేట డిఎస్పి జి.చెంచుబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్‌కి రవిమోనా మనోహరా చారి సూచనల మేరకు సూళ్లూరుపేట సిఐ ఎం.మురళీకృష్ణ తడ ఎస్సై కొండప్ప నాయుడుకి రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బంది సహకారంతో తడ పరిధిలోని శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద తమిళనాడు కర్ణాటక కు చెందిన నలుగురు గంజాయి మగులర్లను అదుపులోకి తీసుకున్నట్లు వారి వద్ద నుండి 20.8 కేజీల గంజాయిని ఒక సెల్ ఫోన్‌ని స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు ముద్దాయిలు తమిళనాడుకు చెందిన ఏ దేవరాజ్ (26), ఎస్.నరేష్ (22), హరిహరన్ మార్సన్ (26), బెంగళూరు కర్ణాటక రాష్ట్రానికి చెందిన సి.నారాయణ(28) సంవత్సరాల వయసు కలిగిన యువకులు అక్రమంగా గంజాయిని తరలిస్తుండడంతో వీరిని అదుపులోకి తీసుకున్నామని, ముద్దాయిలను విచారించి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఉన్నట్లు తెలిపారు. పైకేసులో ప్రతిభ కనపరిచిన సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ నాయుడు, వారి సిబ్బందిని అభినందించి రివార్డు రోల్ కొరకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపడం అయిందని డీఎస్పీ చెంచుబాబు తెలిపారు.

# హద్దులు దాటిన వైకాపా సోషల్ మీడియాకు తగిన శాస్తి చేస్తాం

**చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైకాపా సోషల్ మీడియా హద్దులు దాటి ప్రవర్తిస్తోంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ హెచ్చరించారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోమ్ మంత్రి అనిత, మంత్రి నారా లోకేష్, వారి కుటుంబ సభ్యుల పట్ల వైకాపా అనుకూల సోషల్ మీడియా అల్లరి మూకలు వికృతంగా పోస్టులు పెట్టడాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు.

రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులే లక్ష్యంగా సభ్య సమాజం తలదించుకునేలా పోస్టులు పెడుతూ వైకాపా నీచ రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. వీటన్నిటికీ త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైకాపాను చీదరించుకున్నా ఆ పార్టీ వారికి బుద్ధి రాలేదన్నారు. సోషల్ మీడియా సైకోలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందన్నారు. పోలీసు శాఖను ప్రక్షాళన చేసి వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి మరింత పటిష్ట చర్యలు తీసుకుంటారని, వైకాపా అల్లరి మూకలకు తగిన శాస్తి చేస్తామన్నారు. పోలీసు అధికారులు సోషల్ మీడియా వేదికగా అవాస్తవాలు, అసత్యాలను ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# ఆధ్యాత్మిక నగర అభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా పనిచేద్దాం

**ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**అభివృద్ధే అందరి అజెండా మేయర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నగర అభివృద్ధికి రాజకీయ నాయకులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్పొరేటర్లు, అధికారులకు పిలుపునిచ్చారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం గురువారం ఎస్వీ యూనివర్సిటీ సెనెట్‌హాల్‌లో మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన కమిషనర్ ఎన్.మౌర్య అజెండాను ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి. సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. వీరితో పాటు డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు కౌన్సిల్ సమావేశంలో అజెండా అంశాలపై చర్చించి అభివృద్ధి పనులకు ఆమోదించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రమైన మనం నివాసం ఉంటున్నామని ఇది మనకెంతో అదృష్టమన్నారు. రాజకీయాలను వదిలి అందరం కలిసికట్టుగా కూర్చుని చర్చించుకుని నగర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆర్థిక వనరులను సమకూర్చుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న నిధులను అవసరాలను బట్టి కార్పొరేటర్లతో అధికారులు చర్చించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలన్నారు. నగరపాలక సంస్థలు కార్పొరేటర్లు కూర్చునేందుకు హాలు ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు తెలిపామన్నారు. నగరంలో ఉన్న పార్కుల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించి, వాకింగ్ టాక్ మరమ్మతులు చేయాలన్నారు. టీడీఆర్ బాండ్లు కొరకు పెద్ద సంఖ్యలో బాధితులు వస్తున్నారని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు. నగరంలో రోడ్లకు పాట్చ్ వర్కులు, రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేటర్లు శ్రీవారి దర్శన ఏర్పాట్ల కొరకు బోర్డులో చర్చించి మంచి నిర్ణయం తీసుకునేలా చూస్తానన్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధి మన అజెండాగా అందరూ ముందుకుసాగాలన్నారు. మంచి నిర్ణయాలకు మన కౌన్సిల్ వేదిక కావాలని, లేని పోని చర్చలు వద్దు అన్నారు. మనం చేసే అభివృద్ధి ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరిగేలా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అన్ని విభాగాల అధికారులు ఆయా వార్డుల్లో కార్పొరేటర్లకు, ప్రజలకు అందుబాటులో ఉంటారని అభి వృద్ధి పనులకు తాము ఎప్పుడు బాసటగా నిలుస్తామన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ తిరుపతికి ప్రపంచంలోనేమంచి గుర్తింపు ఉందన్నారు. తిరుపతిలో జరిగే అభివృద్ధి అందరికీ ఆదర్శం కావాలన్నారు. నగరంలో కూరగాయల మార్కెట్ వెళ్తే ఎక్కడపడితే అక్కడ షాప్‌లు పెట్టడంతో అపరి శుభ్రంగా ఉందని సరిచేయాలన్నారు. హోటల్స్‌లో ఆహార పదార్థాలు సరిగా ఉండ డం లేదని, అధికారులతో కూడిన టాస్కోర్స్ బృందం ఏర్పాటు చేయాలన్నారు. ఈ టాస్క్ ఫోర్స్ బృందం ఎప్పటికప్పుడు నగరంలో తిరుగుతూ హోటల్స్‌ని తనిఖీ చేస్తే ప్రజలకు మంచి ఆహారం ఉంటుందన్నారు. డిప్యూటీమేయర్ ముద్ర నారాయణ మాట్లాడుతూ టౌన్ క్లబ్ వారి వద్ద నుండి తీసుకున్న స్థలమునకు టిడీఆర్ బాండు వెంటనే ఇవ్వాలన్నారు. ఎంపి, ఎమ్మెల్యేలు చొరవ చూపి నగర అభివృద్ధికి నిధులు తెప్పించాలని కోరారు. పలువురు కార్పొరేటర్లు తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని, వార్డుల నవివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించాలని కోరారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# వైయస్సార్ పార్టీ నుంచి జనసేన పార్టీలకు చేరిక

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీ చలమరాజు ఇండ్లు వద్ద జరిగిన కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నుంచి జనసేన పార్టీ నుంచి రాజేంద్ర బాబు, షణ్ముగం, సుబ్రహ్మణ్యం రాజు, గుణశేఖర్ రాజు, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో యుగంధర్ మాట్లాడుతూ నిరుపేదల పక్షపాతి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అన్ని వర్గాల ప్రజల దిక్సూచి, జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు ఆకర్షితులై.జనసేన తీర్థం పుచ్చుకున్న వైసీపీ నాయకులు.,జనసేన పార్టీలోనికి సాదర స్వాగతం పలికి, కండువా కప్పి, పవన్ కళ్యాణ్ మనోగతం పుస్తకాన్ని, జనసేన పార్టీ బ్యాగును అందించిన.ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ యువజన సంయుక్త కార్యదర్శి అన్నామలై, కార్వేటినగరం మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.



# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీ నగర్, టిడ్కో కాలనీ శ్మశాన వాటిక అభివృద్ధి కృషి ఎమ్మెల్యే



**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు దివిపాలెం పంచాయతీ గాంధీ నగర్ స్మశాన వాటికను అభివృద్ధి కి గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్కృషి చేస్తున్నారు. గురువారం గాంధీ నగర్, ఇందిరమ్మ కాలనీ, టిడ్కో కాలనీ కి సంబందించిన 3ఎకరాల ఏకైక స్మశానం 5సం.నుండి ముళ్ల పొదలు, కంప చెట్లతో అడవి లాగా ఉండేది. ఎవరైనా చనిపోయినప్పుడు ఖననం చేయాలంటే భయం భయం గా వెళ్లాల్సి వచ్చేది.కూటమి ప్రభుత్వం వచ్చి గూడూరు ఎమ్మెల్యే గా డాక్టర్ పాశం సునీల్ కుమార్ గెలిచిన తరువాత, గాంధీనగర్.దండోరా కాలనీ వాసులు టీడీపీ నాయకులు డాక్టర్ సునీల్ కుమార్ కి ఈ సమస్య ను తెలియజేసి, స్మశానం ను అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. దానికి స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ గూడూరు ఎమ్మెల్యే ఆదేశాల తో రెండు జేసీబీ లతో గాంధీనగర్ రైలుపట్టాల పక్కన ఉన్న స్మశానం లో ఉన్న ముళ్ల చెట్లు, కంప చెట్ల ను తొలగిస్తున్నారు.దాదాపు 3ఎకరాలస్థలం లో గల స్మశానం ను గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ తన సొంత నిధులను ఖర్చు చేసి స్మశానం ను అభివృద్ధి చేయిస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో,స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు స్మశాన వాటిక లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేస్తున్నారు. స్థానిక టీడీపీ నాయకులు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలనుండి ఎన్నో బాధలు పడుతు, స్మశానం కి వెళ్లి ఖననం చేసే వాళ్ళం అని, ఇప్పుడు మా బాధ గూడూరు ఎమ్మెల్యే ఆదేశాల తో తీరుతున్నందుకు చాలా సంతోషం గా ఉందని గాంధీ నగర్, టిడ్కోకాలనీ వాసులు ఎమ్మెల్యే ని కొనియాడారు. తమకు శాశ్వత స్మశాన వాటిక అభివృద్ధికి తన సొంత నిధులు కేటాయించి, స్థానిక నాయకులు ద్వారా అభివృద్ధి చేయిస్తున్న గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఏసుపోగు పెంచలయ్య, రావూరు సురేంద్ర, చింతగుంట కృష్ణయ్య, బట్టేపాటి కృష్ణయ్య, పటాస్, బొనిగర్ల రమణయ్య, దానం శ్యామ్ బాబు, పోలేపల్లి కోటి,స్మశాన వాటికపనులను పర్యవేక్షిస్తున్నారు.

# టీటీడీ బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు, ఎమ్మెల్యే. టీటీడీ బోర్డు మెంబెర్ జ్యోతుల నెహ్రూకు శుభాకాంక్షలు

– మాజీ ఎమ్మెల్యే ఎస్‌సీవీ నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా నియమితులైన బిఆర్ నాయుడు. టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూని శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఎస్‌సి. వి నాయుడు గురువారం తిరుమలలో మర్యాదపూర్వకంగా కలిసి. శాలువాతో సత్కరించి. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భం గా యస్సివి నాయుడు మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడాలని. సామాన్య భక్తులకు ఆ వెంకటేశ్వర స్వామి దర్శనం ఆనందదాయకంగా కలిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్సి వి నాయుడు. తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, గోగినేని భాస్కర్‌నాయుడు. గోగినేని సురేష్ నాయుడు పాల్గొన్నారు.



# అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేయగలవా చెవిరెడ్డి.?

## - అవినీతిపరుడు చెవిరెడ్డిని ప్రమాణం చేసిన టిడిపి నేతలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ హయాంలో చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతికి పాల్పడలేదని శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రమాణం చేయగలవా అని చెవిరెడ్డిని చంద్రగిరి టిడిపి నేతలు ప్రశ్నించారు. కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతికి పాల్పడ్డాడని ప్రమాణం చేసేందుకు గురువారం చంద్రగిరి టిడిపి మండల నాయకులు వెళ్లారు. అయితే టిటిడి నిబంధనలో ఉండడంతో అక్కడ అధికారులు ప్రమాణం చేసేందుకు టిడిపి నాయకులకు అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆలయం పక్కనే ఉన్న వినాయకస్వామి ఆలయం వద్ద చెవిరెడ్డి అవినీతి పరుడని టీడీపీ నేతలు ప్రమాణం చేసి సవాల్ విసిరారు. అనంతరం టీఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు మొక్కల కుమారరాజారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఐదు నెలలుగా నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, టీడీపీ నేతలుపై చెవిరెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. చెవిరెడ్డి సోషల్ మీడియా తన అనుకూల పత్రిక ద్వారా తప్పుడు ప్రచారాలు కథనాలు రాయిస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీని నైతికంగా దెబ్బతీయాలని ఉద్దేశంతో నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఎమ్మెల్యే నాని టిడిపి నాయకులు కార్యకర్తలుపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. చెవిరెడ్డి కుటుంబ సభ్యులు ఇసుక గ్రావెల్ భూకబ్జాలకు పాల్పడి వందల కోట్లు సంపాదించారని నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. మాపై దుశ్రప్రచారం చేస్తున్న చెవిరెడ్డి దమ్ముంటే అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేసిన తర్వాత మాపై విమర్శలు చేసే హక్కు ఉంటుందన్నారు. దైవభక్తి కలిగిన చెవిరెడ్డి శ్రీనివాస మంగాపురం తుమ్మలగుంట ఆలయాల వద్ద అవినీతి చేయలేదని ప్రమాణం చేయగలవాని ప్రశ్నించారు. చెవిరెడ్డి అవినీతిపరుడని తుమ్మలగుంటలో ప్రమాణం చేసేందుకు సిద్ధమ న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీరంగారి రమేష్ రెడ్డి, వలపల దశరథ నాయుడు, ఆర్ మునిరత్నం రాయల్, ఎస్ గౌస్ బాషా, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ధనంజయ రెడ్డి, గురుమూర్తి రెడ్డి, వినోద్ రెడ్డి, ఎజి పల్లి బాల, సునీల్, ఎల్లయ్య, వినోద్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్యాలయానికే పరిమితమైన బోర్ వెల్ టాక్టర్ !

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ప్రజలకు పట్టెడు అన్నం పెట్టేందుకు నిరంతర శ్రామికుడిగా ఆరుగాలాలు కష్టపడుతూనే ఉంటాడు రైతన్న. దేశానికి వెన్నుముక రైతన్న. దేశంలో. రాష్ట్రంలో 70 శాతం ప్రజలు వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్నారు. వారికి వ్యవసాయమే జీవనాధారం. రైతన్న ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలం మవుతున్నాయి. ఎన్ని నష్టాలు. కష్టాలు ఎదురైనా వ్యవసాయం చేయడం మాత్రం రైతు మానుకోడు. అప్పుల్లో పుట్టి అప్పుల్లో పేరిగి అప్పుల్లోనే చనిపోతున్నాడు. రైతన్న పుట్టెడు కష్టాల్లో ఉంటే మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు రైతన్నకు కన్నీళ్లు తెప్పిస్తూ ఆనంద డోలికల్లో అధికారులు ఊరేగుతున్నారు. విద్యుత్ శాఖలో వేలకు వేల రూపాయలు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ రైతన్నలపై కనికరం చూపకపోవడం హృదయ విచారకరం. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తూర్పు మండలాల్లోనే అత్యధికంగా రైతులు వరి సాగు చేస్తుంటారు. శ్రీకాళహస్తి ట్రాన్స్ కో పరిధిలో శ్రీకాళహస్తి రూరల్. బి.ఎన్ కండ్రిగ. కె వి బి పురం. ఏర్పేడు మండలాలు ఉన్నాయి. పట్టణంలో ధర్మరాజులు గుడి ఎదురుగా ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయానికి సుమారు 18 లక్షల రూపాయలు విలువైన బోర్ వెల్ ట్రాక్టర్లును ప్రభుత్వం మంజూరు చేసింది. ట్రాక్టర్లు నడిపేందుకు ఎల్ ఎండి లైన్ మాన్ కం డ్రైవర్ పోస్టులు కూడా మంజూరు చేసింది. ఈ బోర్వెల్ టాక్టర్ సహాయంతో రైతులకు పాడైపోయిన ట్రాన్స్ఫర్లను దించడం, దిమ్మెలపై ట్రాన్స్ఫర్ లు పెట్టడం. విద్యుత్ పోల్స్ వేసేందుకు రంధ్రాలు వేయడం, అందులో విద్యుత్ పోల్స్ నాటడం వీరి పని. రైతులకు దీని అవసరం ఎంతో ఉందని గుర్తించి ప్రభుత్వం మంజూరు చేసింది. గతంలో ఏడికంట్రోల్ లో విధులు నిర్వహించేది. ప్రస్తుతం వీటి నిర్వహణ జిల్లా అధికారులకు వెళ్లింది. 2018 సంవత్సరం శ్రీకాళహస్తిలో విద్యుత్ కార్యాలయానికి కొత్త బోర్వెల్ ట్రాక్టర్ ను తీసుకొచ్చారు. కొన్ని రోజులకే ఈ బోర్వెల్ ట్రాక్టర్ కార్యాలయానికె పరిమితమైంది. విధులు నిర్వహించాల్సిన ఓ డ్రైవర్ దుమ్మాకొడుతూ అధికారులకే సవాల్ గా మారాడని విమర్శలున్నాయి. బోర్వెల్ ట్రాక్టర్ డ్రైవర్ ను విద్యుత్ స్తంభాలు నాటేందుకు పిలిస్తే ట్రాక్టర్ రిపేర్ లో ఉందని. మీ వల్ల అయితే ఏమి చేసుకుంటారో చేసుకోండి అంటూ దురుసుగా సమాధానం చెబుతున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాకు రాజకీయ పలుకుబడి ఉంది, నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ. అధికారులకే హెచ్చరికలు చేస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో చేసేది ఏమీ లేక ప్రైవేట్ బోర్వెల్స్ ట్రాక్టర్లు అన్నదాతలు ఆశ్రయించాల్సి వస్తుంది. ఆ ఉద్యోగి తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజీవ్ నగర్ లో ఆఉద్యోగితో పాటు కొంతమంది సహా ఉద్యోగులు ప్రభుత్వ ఆస్తి కబ్జా చేశారని విమర్శలు కూడా ఉన్నాయి. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టడంతో పాటు అధికార యంత్రాంగాన్ని తన గుప్పెట్లో పెట్టుకున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో అన్నదాతలు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో విద్యుత్ శాఖ అధికారులు చుట్టూ ప్రదర్శనలు చేయాల్సి వస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతన్నలకు న్యాయం చేయాల్సిందిగా పలువురు కోరుతున్నారు.





# ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** ఆటో డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో నిబంధనలు పాటించాలని గూడూరు ఒకటవ పట్టణ సీఐ శేఖర్ బాబు అన్నారు. గురువారం గూడూరు రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఆటోలు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని ఆటోవాలాలపై జరిమానా విధించారు. ఆటో నడిపే సమయంలో షార్ట్ ధరించకూడదన్నారు. ఖాకీ చొక్కా ధరించాలన్నారు. అధికమంది ప్రయాణీకులను ఎక్కించ కూడదన్నారు. మద్యం సేవించి ఆటో నడపకూడదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

# శ్రీకాళహస్తి బాబు అగ్రహారం విద్యార్థులకు ఎమ్మెల్యే బొజ్జల అభినందనలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి బాబు అగ్రహారం మునిసిపల్ హైస్కూల్ కు చెందిన స్కాట్ విద్యార్థి శ్రీనివాసులు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా రాజ్య పురస్కార్ సర్టిఫికెట్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో వీరు మరెన్నో ఉన్నత స్థాయికి వెళ్లడానికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

